

హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో శుక్రవారం మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్‌లను మాజీ ఎమ్మెల్యే సి.ప్రతాప్‌రెడ్డి, కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి వై.అంజయ్యయాదవ్ గెలుపు కోసం తమ వంతుగా కృషి చేస్తామని వారు తెలిపారు. త్వరలో ప్రారంభమయ్యే బీఆర్‌ఎస్ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటానని వివరించారు. పార్టీ గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలని, కారు గుర్తు గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రులు సూచించినట్లు తెలిసింది. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మంత్రులను కలువడంతో ఆయనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలకు తెరపడినట్లు అయిందని ఆయన వర్గీయులు అభిప్రాయపడుతున్నారు. – షాద్‌నగర్, అక్టోబర్ 13

# కారులో 20 తులాల బంగారం

**తనిఖీల్లో పట్టుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు**



పెద్దఅంబర్‌పేట వద్ద వాహనాలు తనిఖీలు చేస్తున్న సీఐ మన్మోహన్, సిబ్బంది

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 13: ఎలాంటి పత్రాలు లేకుండా కారులో తరలిస్తున్న 20 తులాల బంగారాన్ని శుక్రవారం రాత్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ మన్మోహన్ కథనం ప్రకారం.. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా పెద్దఅంబర్‌పేట ఓఆర్‌ఆర్ సమీపంలోని సంపూర్ణ హోటల్ వద్ద వనస్థలిపురం డీఐ వెంకట్, అబ్దుల్లాపూర్‌మెట్ ఎస్సై కరుణాకర్‌రెడ్డి సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.12 లక్షల విలువైన 20 తులాల బంగారు ఆభరణాలు, రూ.9 వేల విలువైన వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు గురువారం అర్ధరాత్రి మరో వాహనంలో తరలిస్తున్న రూ.2 లక్షలను పట్టుకున్నారు.

# ఇంటింటికీ సంక్షేమ పథకాలు

- చేవెళ్ల ఎంపీ, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి గడ్డం రంజిత్‌రెడ్డి
- హిమాయత్‌నగర్, ఎన్కేపల్లి, బాకారం జాగీర్ గ్రామాల్లో సన్నాహక సమావేశాలు



ఎన్కేపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రంజిత్‌రెడ్డి

మొయినాబాద్, అక్టోబర్ 13 : గులాబీ కండువా మన గుండె నిండా ఉందని, ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందరికీ వివరించాలని చేవెళ్ల ఎంపీ, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి రంజిత్‌రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే యాదయ్య వస్తేనే గ్రామాల్లోకి వెళ్లాలని కాదని... ప్రతి కార్యకర్త గ్రామాలకు వెళ్లి ప్రచారం చేసి యాదన్నను భారీ మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలన్నారు. నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు గ్రామాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్, ఎన్కేపల్లి, బాకారం జాగీర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, జడ్పీటీసీ కాలె శ్రీకాంత్ అధ్యక్షతన సన్నాభక సమావేశాలు నిర్వహించారు. ఎన్కేపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహంపై నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం పదేండ్లలో ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, గెలుపు కోసం ఎలా పని చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తలసరి ఆదాయం పెరగడంతో దేశంలోనే రాష్ట్రం నంబర్ వన్‌గా నిలిచిందన్నారు.

**యాదయ్యను ఆశీర్వదించండి**

ప్రజల కోసం ఎమ్మెల్యే యాదయ్య 18 గంటల పాటు పని చేస్తున్నారని ఎంపీ తెలిపారు. 45 రోజుల పాటు ప్రజల మధ్య ఉండి వారి నుంచి కారు గుర్తుకు ఓటు వేయించి యాదన్నను భారీ మెజారిటీతో గెలిపిస్తే యాదన్న ఐదేండ్ల పాటు మన కోసం పని చేస్తారన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి యాదన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జయవంత్, సుధాకర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి నర్సింహాగౌడ్, హిమాయత్‌నగర్ సర్పంచ్ మంజులారవియాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సంఘం రాజూగౌడ్, ఎన్కేపల్లి ఎంపీటీసీ రితీశ్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, బాకారం సర్పంచ్ రాఘవరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింహ, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఏ రవూఫ్, డైరెక్టర్లు రాజూగౌడ్, బిక్షపతిగౌడ్, కుమ్మరి రాము, పీఏసీఎస్ మాజీ చైర్మన్ జగన్ మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రవియాదవ్, రాఘవేందర్‌యాదవ్, దర్శన్, స్వామి, యాదయ్య, లీగల్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ జీఎన్ రాజు, బీఆర్‌ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు పరమేశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేశ్, మోత్కుపల్లి ఉపసర్పంచ్ కిరణ్, వార్డు సభ్యుడు వెంకటేశ్, నాయకులు డేవిడ్, మిట్టు, భాస్కర్, రత్నం, యాదగిరిచారి, సునీల్, సత్యనారాయణగౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధి అంతా చేవెళ్ల వైపే..

హైదరాబాద్ దేశంలోనే అతి పెద్ద నగరంగా రూపాంతరం చెందిందని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులు, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం జీవో 111ను ఎత్తివేసిందని చెప్పారు. చేవెళ్ల ప్రాంతాన్ని హెచ్‌ఎండీఏ పరిధిలోకి తీసుకుని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని తెలిపారు. చేవెళ్ల, వికారాబాద్ ప్రాంత ప్రజలకు సులువుగా, మెరుగైన రవాణా సౌకర్యాన్ని మెరుగు పర్చాలనే ఆలోచనతో హైదరాబాద్ నుంచి చేవెళ్ల మీదుగా వికారాబాద్ వరకు ఎంఎంటీఎస్ రైలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు.

# బీఆర్ఎస్‌లోకి క్యూ

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న చేరికలు**

**ఇబ్రహీంపట్నం, తాండూరు, కొడంగల్, వికారాబాద్ ఎమ్మెల్యేల సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్న ప్రతిపక్షాల నేతలు**



పెద్దఅంబర్‌పేట :ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మర్రిపల్లి కాంగ్రెస్ నాయకులు



తాండూరు : బీఆర్‌ఎస్‌లో చేరిన బషీరాబాద్ మండల వాసులు

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 13: కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి అందరూ బీఆర్‌ఎస్‌లో చేరేందుకు ఇష్టపడుతున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 15వ వార్డు పరిధి మర్రిపల్లికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ నాయకులు పాశం దామోదర్, అనంతుల వెంకటేశ్వర్‌రెడ్డి, గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు కప్ప సత్యనారాయణగౌడ్, ఉపాధ్యక్షుడు నక్క శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరగా.. వారికి కిషన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ నాయకులు నక్క బుచ్చయ్యగౌడ్, సీక కృష్ణగౌడ్, నక్క మహేందర్‌గౌడ్, గౌడ సంఘం డైరెక్టర్ నక్క అమరేందర్‌గౌడ్, నక్క పాండుగౌడ్, నక్క హనుమంతుగౌడ్, నక్క వేణుగౌడ్, సీక శంకరయ్యగౌడ్, సీక స్వామిగౌడ్, సీక దాసూగౌడ్, నక్క రాజూగౌడ్, నక్క హరిబాబు గౌడ్ తదితరులు ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

**కుల వృత్తులకు చేయూత**

ఇబ్రహీంపట్నంరూరల్ : తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ కులవృత్తిదారులకు ఆర్థిక చేయూతనిచ్చి వారు ఎదిగేలా అండగా నిలిచారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం నుంచి వడ్డెర కుటుంబాలు, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ మర్పల్లికి చెందిన గౌడకులస్తులు శుక్రవారం ఎలిమినేడులోని ఎమ్మెల్యే వ్యవసాయ క్షేత్రంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో దండుమైలారం గ్రామానికి చెందిన శంకరయ్య, యాదయ్య, మర్పలికి చెందిన కృష్ణారెడ్డి, సత్యనారాయణ, బుచ్చయ్యగౌడ్ ఉన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రమణారెడ్డి, సర్పంచ్ మల్లీశ్వరి, నాయకులు జంగ య్య, వెంకటేశ్వర్‌రెడ్డి, దామోదర్, జగన్నాథం, వెంకటేశ్, జగదీశ్, ఐలేశ్, జయమ్మ పాల్గొన్నారు.

**దూసుకుపోతున్న కారు**

తాండూరు : తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలో గులాబీ పార్టీ జోరు మీదున్నది. కారు స్పీడ్‌తో దూసుకుపోతున్నది. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో పాటు బీఆర్‌ఎస్ శ్రేణులు చేస్తున్న ముమ్మర ప్రచారాలకు బీఆర్‌ఎస్‌కు ప్రజలు అనూహ్య మద్దతు పలుకుతున్నారు. బీఆర్‌ఎస్‌కు మద్ధతుగా వివిధ కుల సంఘాల ప్రజలు, ప్రతిపక్షాల నేతలు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నారు. శుక్రవారం బషీరాబాద్, తాండూరు మండలంలోని గ్రామాల నుంచి ప్రజలు బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ పార్టీకే ఓటు వేసి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. బంగారు తెలంగాణ సాధనకు తమతో మద్దతుగా బీఆర్‌ఎస్‌లో చేరిన ప్రజలకు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు.

**ప్రతిపక్షాల మాయమాటలు నమ్మకండి**

కొడంగల్ : మోసపూరిత ప్రతిపక్షాల మాయమాటలు నమ్మవద్దని, అభివృద్ధిని సాధిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించి మరింత ప్రగతికి సహకరిద్దామని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలో ఎమ్మెల్యే సమక్షంలో కొడంగల్ మండలంలోని రుద్రారం, మద్దూర్ మండలంలోని భూనీడ్ గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదేండ్లలో రూ.కోట్ల నిధులతో కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కోసం సైనికుల్లా నిలిచి పార్టీ గెలుపునకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డితో పాటు బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**తెలంగాణ పథకాలు దేశంలోనే ఆదర్శం**

వికారాబాద్ : తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దే శానికే ఆదర్శమని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో వికారాబాద్ మండలం సిద్దులూర్, మర్పల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎంతో దూరదృష్టితో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని వివరించారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ వికారాబాద్ మండల అధ్యక్షుడు కమాల్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, రాజు, మర్పల్లి జడ్పీటీసీ మధుకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్ : ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు



వికారాబాద్ :ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు